







● దుర్గామాత నమోనమః


రావికమతం మండలం కొత్తకోటలో దుర్గాదేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ


నర్సీపట్నంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

దుర్గామాత అనుగ్రహించి దుర్గతుల నుంచి తప్పించాలని భక్తులు వేడుకున్నారు. కోటి సూర్యప్రభలతో వెలుగొందే అమ్మవారిని అర్చించి శత్రుబాధలు తొలగించాలని, సర్వత్రా విజయం ప్రాప్తించాలని పూజించారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఎనిమిదో రోజు ఆదివారం దుర్గాదేవిగా కనకదుర్గమ్మ దర్శనమిచ్చారు.

- నర్సీపట్నం, రావికమతం, బుచ్చెయ్యపేట, మాడుగుల రూరల్


మాడుగుల మండలం దుర్గాదేవి అలంకరణలో వంటర్లపాలెం కనకదుర్గమ్మ


బుచ్చెయ్యపేట మండలం విజయరామరాజుపేటలో 52 కేజీల లడ్డూను అమ్మవారికి సమర్పించడానికి తీసుకెళ్తున్న భక్తుడు గోవింద













రూ.4 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: మున్సిపాలిటీ 10వ వార్డు పెద బొడ్డేపల్లికి చెందిన బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ ఆదివారం అందజేశారు. అంజూరి బంగార్రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4 లక్షలు మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు


వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

నర్సీపట్నం: క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని టౌన్ సీఐ ఎన్.గణేష్ పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్ సహకారంతో నర్సీపట్నం యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించేవారికి ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ పోటీల్లో 13 జట్లు పాల్గొన్నాయి. వ్యాపారి వెలగానారాయణరావు, నిర్వాహకులు కోటిబాబు, చంటి, చరణ్, పీడీలు కె.రమేష్, పి.వి.రమణ పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధన ఉపవాస సభలు


బిషప్ డానియల్ దంపతులను సన్మానిస్తున్న పాస్టర్ జాన్‌బాబు, సంఘ సభ్యులు

నర్సీపట్నం: పాత కె.డి.పేటలోని జీసస్ ఫెయిత్ మినిస్ట్రీస్ చర్చి 30వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మూడు దినాల ఆరాధన ఉపవాస సభలు పాస్టర్ రెవ..జాన్‌బాబు ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిషప్ డాక్టరు డానియల్ దంపతులను పాస్టర్‌తోపాటు సంఘ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా డానియల్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక జీవితం ద్వారా మంచి మనస్సు పొందడంతోపాటు సుఖవంతమైన జీవితాన్ని గడపగలమన్నారు. దేవుణ్ని ఆరాధించడం ద్వారా సకల జనులకు మేలు చేకూరుతుందన్నారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కు టీవీ వితరణ


అసోసియేషన్ సభ్యులకు టీవీ అందజేస్తున్న చింతకాయల సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం: సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు టీవీ వితరణ చేశారు. సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో టీవీ ఏర్పాటు చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసోసియేషన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు తన సొంత నిధులతో దీన్ని సమకూర్చానన్నారు. అసోసియేషన్ ఏ అవసరమొచ్చిన తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కె.వి.సుబ్బారావు, కర్రి రామ్‌గోపాల్, జీకెఆర్.కుమార్, బి.అప్పారావు తదితర్లు పాల్గొన్నారు.

లలితాదేవి అమ్మవారికి పూజలు


లలితాదేవి అమ్మవారికి పూజలు చేస్తున్న వెంకటేశ్, పూజ దంపతులు

మాడుగుల రూరల్: దసరా ఉత్సవాల్లో భాగంగా చీడికాడ మండలం అప్పలరాజుపురం లలితాదేవి ఆలయంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కుమారుడు వెంకటేష్, పూజ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వీరిని ఆశీర్వదించారు. సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, కురచా నారాయణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు కురచా శ్రీను, బండారు నూకరాజు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ నేతలు

మాడుగుల రూరల్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కె.జె.పురం కళావేదికపై దుర్గాదేవి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నియోజకవర్గ నాయకుడు పైలా ప్రసాదరావు ఆదివారం సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ ఇరువురు విరాళం అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు భీశెట్టి శ్రీనివాసరావు, రాపేట జోగినాయుడు, యల్లపు రాము, ఆదిబాబు, పెంటయ్య, బాబ్జి పాల్గొన్నారు.









